అభివృద్ధి జరగాలంటే జగనన్నే సీఎం కావాలి


జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల


కంభం: పెద్దనల్లకాల్వలో..


త్రిపురాంతకం: మాట్లాడుతున్న ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి


కురిచేడు: అభివృద్ధి పనుల బోర్డును ప్రారంభిస్తున్న నాయకులు

గిద్దలూరు రూరల్: ప్రజల కోసం అహర్నిశలూ పోరాడే మన జగనన్నకు అందరం కలిసి మద్దతుగా నిలబడదామని ఎంపీపీ కడప లక్ష్మి పిలుపునిచ్చారు. మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కొమ్మునూరులో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల కన్వీనర్ పూలి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఓబులరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, బాలఅంకిరెడ్డి, సంగని అంకిరెడ్డి, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

కురిచేడు: గడిచిన నాలుగున్నరేళ్లలో ప్రజలు అడగకుండానే వారికి కావాల్సిన అవసరాలను గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మండలంలోని బోధనంపాడు సర్పంచ్ వేమా శివ పేర్కొన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మండలంలోని బోధనంపాడులో మంగళవారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఒక్కడేనని మాజీ జెడ్పీటీసీ వరికూటి వెంకటేశ్వర్లు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, మండల కన్వీనర్ యన్నాబత్తుల వెంకట సుబ్బయ్య, మాజీ సర్పంచ్ బత్తుల చిన సుబ్బయ్య, ఈఓఆర్డీ ప్రసాదరావు, వేమా చిన్న ఆంజనేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: ప్రభుత్వ పథకాలతో ప్రజలను అభివృద్ధి-సంక్షేమ పథంలో నడిపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని దూపాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ చల్లా యల్లారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్. సుశీల వెంకట పిచ్చయ్య, గ్రామ సర్పంచ్ శైలజ, ఎంపీటీసీ శార, పార్టీ నాయకులు ఎస్.రంగబాబు, వెంకటేశ్వర్లు, సరళ పాల్గొన్నారు.

కంభం: రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. మండలంలోని పెద్దనల్లకాల్వ సచివాలయం పరిధిలో మంగళవారం రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలి కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, పిడతల సుజాత, పల్నాటి బోడయ్య, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, కో ఆప్షన్ సభ్యుడు సలీం, వైఎస్సార్ సీపీ నాయకులు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఓరుగంటి వెంకట నారాయణ, చప్పిడి గాలయ్య, లక్ష్మీనారాయణ, స్వరూప్‌కుమార్, చెరుకుపల్లి రవి పాల్గొన్నారు.

బేస్తవారిపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలిచాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి అన్నారు. మండలంలోని బసినేపల్లెలో మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సచివాలయ ఆవరణలో సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును ఆవిష్కరించారు. బస్టాండ్ ఆవరణలో పార్టీ పతాకం ఏర్పాటు చేశారు. మండల ఉపాధ్యక్షులు డి.ఖాజామీయా, ఎంపీటీసీ సభ్యుడు పూజల నారాయణ, నాయకులు కె.సుబ్బరాయుడు, దార్ల బాలనరసయ్య, గోనే యేబు, వినుకొండ ప్రభాకర్, సుబ్బయ్య, కోటయ్యలు పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని మల్కాపురం సచివాలయం వద్ద మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ వలి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ప్రజలకు వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్స్‌ను పంపిణీ చేశారు. స్థానిక సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా, సొసైటీ అధ్యక్షుడు కుమ్మిత జయరామిరెడ్డి, సర్పంచ్‌లు సుమలతాశ్రీకాంత్‌రెడ్డి, ఈఓఆర్డీ కేజీఎస్ రాజు పాల్గొన్నారు.

దొనకొండ (కురిచేడు): వైఎస్ జగన్‌మోహనరెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండల జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య పేర్కొన్నారు. మండలంలోని కొచ్చర్లకోట సచివాయలంలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ ఎం.సుధాకర్, వైస్ ఎంపీపీలు వి.వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, ఎంఎల్ఓ మార్టిన్, ఈఓఆర్డీ వైవీడీ ప్రసాద్, మండల సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: నిరుపేదలకు నిరంతరంగా సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని యడవల్లి సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి, ఒంటేరు నాగేశ్వరరావు, యడవల్లి సచివాలయ కన్వీనర్లు చిట్యాల వెంకటేశ్వరరెడ్డి, నాగమణి బాలకాశయ్య, దొండేటి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ పాందుగుల నాగలక్ష్మ్మ, మండల నాయకులు లాలునాయక్, చిట్యాల శ్రీరాములరెడ్డి, వెన్నా పాండు రంగారెడ్డి, దూదేకుల రసూల్, సోషల్ మీడియా కన్వీనర్ వెన్నా బ్రహ్మానందరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులు చిట్యాల వెంకటేశ్వరరెడ్డి ఇంట్లో పల్లె నిద్ర చేశారు.

దర్శి: కులాలు, మతాలు, ప్రాంతాలు చూడకుండా అందరినీ సమానంగా అన్నీ ప్రాంతాలకు సమాన అభివృద్ధిని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని తూర్పు వెంకటాపురం, గణేశ్వరపురం గ్రామ సచివాలయాల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం జరిగింది. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, జేసీఎస్ మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, వైస్ ఎంపీపీ కొరివి మునలయ్య పాల్గొన్నారు.

రాచర్ల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ షేక్ ఖాశింబీ అన్నారు. మండలంలోని అనుమలవీడు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. తొలుత అనుమలవీడు సచివాలయం పరిధిలోని జరిగిన సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఎంపీపీ షేక్ ఖాశింబీ, జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం చేతుల మీదుగా ఆవిష్కరించారు. జేఏసీ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యేలం మురళీకృష్ణ, సర్పంచ్ షేక్ పల్నాటి లతీఫ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు సూర పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: అన్ని వర్గాల ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన విధానం, ఆచరణ తీరును గమనించారని, రాష్ట్రాభివృద్ధికి మళ్లీ ఏపీకి సీఎంగా జగనన్న కావాలని వారు కోరుకుంటున్నారని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గంగవరం సచివాలయ పరిధిలో ఈవోఆర్డీ శరత్ బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ లక్ష్మి అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కందుల వెంకటయ్య, సర్పంచ్ కోటిరెడ్డి, మండలు ఉపాధ్యక్షుడు రవణరెడ్డి, ఎంపీటీసీ రాములు, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఎంఎల్ఓ వాసు, నాయకులు యల్లారెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, జేఏసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గురువయ్య, గాలిరెడ్డి, జానారెడ్డి పాల్గొన్నారు.

పెద్దారవీడు: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలో మద్దలకట్టలో ఏపీకి జగనే ఎందుకు కావాలని కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తొలుత దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండా, సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. సర్పంచ్ గుంటు గాలెమ్మ, మండల సచివాలయం కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ సొంటి నాగార్జునరెడ్డి, పార్టీ నాయకులు మూల సత్యంరెడ్డి, ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, మూల శ్రీనివాసరెడ్డి, ఎఫ్ఏ వెంకటరెడ్డి, వార్డు మెంబర్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని పాతపాడు గ్రామంలో సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ, చినరామిరెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ.. సచివాలయం పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి రూ.23 కోట్లను నాలుగేళ్లలో ప్రభుత్వం ఖర్చు చేసిందని పేర్కొన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలపించుకుందామన్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్దన్, ఎంపీపీ మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ ఏడుకొండలు, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, ఎంపీటీసీ కరేటి నాగలక్ష్మి కోటేశ్వరరావు, ఇరసలగుండం సర్పంచ్ ఓబులరెడ్డి, నాయకులు దొంతిరెడ్డి పెదరామిరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, గుంటక నారాయణరెడ్డి, ఏలూరి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: పట్టణంలోని అరవిందఘోష్ సచివాలయం పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీ కృష్ణ పాల్గొన్నారు. సచివాలయం పరిధిలో 4,317 మందికి ప్రభుత్వం డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.37.72 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దొడ్డ భాగ్యలక్ష్మీ, కొత్త కృష్ణ, వార్డు అధ్యక్షులు అనీఫ్‌ఖాన్, డీఇ సుబానీ తదితరులు పాల్గొన్నారు. వార్డులో పార్టీ జెండా ఆవిష్కరించారు.

క్లుప్తంగా

3న దివ్యాంగులకు ప్రత్యేక క్యాంప్


మాట్లాడుతున్న గోపాల్‌రెడ్డి

మార్కాపురం: వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో డిసెంబర్ 3న ప్రత్యేక క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సహకారంతో దివ్యాంగులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు కంప్యూటర్ శిక్షణ, చిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం, వివాహ పరిచయ వేదిక, ఉచిత బస్ పాస్, సదరం దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. భోజన దాత 9వ వార్డు కౌన్సిలర్ సిరాజ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ పట్టణ అధ్యక్షుడు నడికట్టు వెంకట రమణారెడ్డి, రూరల్ అధ్యక్షుడు శేఖర్, టౌన్ ప్రధాన కార్యదర్శి సురేంద్ర, కోశాధికారి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుపై రైతులకు శిక్షణ


రైతులకు శిక్షణ ఇస్తున్న విజయభాస్కర్

మార్కాపురం రూరల్: మండలంలోని భూపతిపల్లి గ్రామంలో పండ్ల తోటలు, మిరప సాగు రైతులకు ఒంగోలు ఉద్యాన శిక్షణ సంస్థ అధికారులు మంగళవారం అవగాహన కల్పించారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ.. రైతులు సరైన నారు, విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, విత్తనశుద్ధితో చాలా వరకు తెగుళ్ల నుంచి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. మిరప సాగులో యాజమాన్య పద్ధతులను వివరించారు. అధికారి డి.రమేష్ మాట్లాడారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

మార్కాపురం టౌన్: ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్లో ఓటర్ల జాబితా, సవరణలు, సంబంధిత క్లైయిమ్స్ పరిష్కారంపై బీఎల్ఓ, సూపర్‌వైజర్లు, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలతో నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. కలెక్టర మాట్లాడుతూ పెండింగులో ఉన్న క్లైయిమ్స్‌ను పరిష్కారంలో నిబంధనలను ఉల్లంఘించరాదని సిబ్బందికి స్పష్టం చేశారు. లోపరహితమైన ఓటర్ల జాబితా రూపొందించడంతోనే ఎన్నికల ప్రక్రియ సగం పూర్తయినట్లవుతుందన్నారు. బీఎల్ఓ విధులు నిర్వర్తిస్తున్న సచివాలయ సిబ్బంది ఎన్నికల విధులను రెగ్యులర్ డ్యూటీ కాదనే అభిప్రాయంతో ఉండరాదని చెప్పారు. ఓట్ల తొలగింపు విషయంలో బీఎల్ఓలు కచ్చితంగా నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఆదేశించారు. డిసెంబరు 9 నాటికి వచ్చే క్లైయిమ్స్ అన్నింటినీ పరిష్కరించి జనవరిలో పబ్లిష్ చేసే ముసాయిదా ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లుండేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియలో గ్రామ, వార్డు వలంటీర్లను భాగస్వాములను చేయవద్దని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం గుండంచర్ల నిర్వాసితులు కలెక్టర్‌ను కలిసి ఒకే ప్రాంతంలో పునరావాస గృహాలు కేటాయించాలని వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించారు. జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ సేథుమాధవన్, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రుణాల రెన్యువల్‌పై ఆందోళన


బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న రైతులు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని కెనరా బ్యాంకు వద్ద పదుల సంఖ్యలో రైతులు మంగళవారం ఆందోళనకు దిగారు. రుణాల రెన్యువల్‌పై కొద్ది నెలలుగా రైతులకు, బ్యాంకు అధికారులకు మధ్య సాగుతున్న వ్యవహారమే ఆందోళనకు కారణం. వివరాల్లోకి వెళ్తే.. కెనరా బ్యాంకులో సుమారు 100 మందికి పైగా రైతులు, వ్యాపారులు ఒక్కొక్కరు రూ.2.5 లక్షల వరకు రుణం తీసుకున్నారు. రుణాలు రెన్యువల్ కోసం ఫీల్డ్ ఆఫీసర్ గౌతమ్‌ను సంప్రదించగా ఆయన సూచన మేరకు వడ్డీ చెల్లించారు. అయితే ఆ నగదును లోన్ ఖాతాకు జమ చేయకపోగా రుణం కూడా రెన్యువల్ చేయలేదు. మరోమారు వడ్డీ చెల్లించాలని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో రైతులు, వ్యాపారులు విస్తుపోయి బ్యాంకు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ తంతు సుమారు 7, 8 నెలల నుంచి సాగుతోందని, ఫీల్డు ఆఫీసర్‌పై బ్యాంకు సిబ్బంది విచారణ కూడా చేయలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఒంగోలు సీనియర్ రికవరీ మేనేజర్ అరుణ్‌కుమార్ బ్యాంకుకు చేరుకుని రైతులతో చర్చించారు. ఫీల్డ్ ఆఫీసర్ గౌతమ్‌కు ప్రమాదం కారణంగా సుమారు 20 రోజుల నుంచి సెలవులో ఉన్నారని తెలిపారు. వడ్డీ చెల్లించిన ఖాతాదారుల వివరాలు సేకరించారు. రీజినల్ బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులందరికీ చేస్తామని హామీ ఇచ్చారు.

కార్మికులకు అండగా సీఎం జగన్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ, పక్కన ఆప్కాస్ డైరెక్టర్లు

మార్కాపురం టౌన్: రాష్ట్రంలోని కాంట్రాక్టు కార్మికులకు ఆప్కాస్ ద్వారా వేతనాలు అమలు చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆప్కాస్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులతో డైరెక్టర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ గతంలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చాలా తక్కువ అందాయని వాటిలో కాంట్రాక్టర్ల కమీషన్లు అన్నీపోగా సుమారు 10 నుంచి 11 వేల వరకూ వచ్చేవనీ, సీఎం వైఎస్ జగన్ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఆప్కాస్ ఏర్పాటు చేసి మధ్యవర్తి ప్రమేయం లేకుండా సుమారు రూ.21 వేల వేతనాన్ని వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నారన్నారు. కార్మికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ మాట్లాడుతూ.. కార్మికులకు మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం ఆప్కాస్ డైరెక్టర్లు డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, భాస్కర్‌రెడ్డి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంబవరం లయన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, కమిషనర్ గిరికుమార్, డాక్టర్ కిరణ్, కౌన్సిలర్ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ భూముల పరిశీలన


కంపెనీ స్థాపనకు అవసరమైన మౌళికవసతుల గురించి వివరిస్తున్న ప్రతినిధి

దొనకొండ (కురిచేడు): మండలంలోని ప్రభుత్వ భూములను ఏపీఐఐసీ ఎండీ, పరిశ్రమల శాఖ కమిషనర్, మారిటైమ్ బోర్డు మెంబరు ప్రవీణ్‌కుమార్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మంగళవారం పరిశీలించారు. మండలంలోని బాదాపురం, రుద్రసముద్రం, ఇండ్లచెరువు, రాగమక్కపల్లి గ్రామాల పరిధిలోని భూములను, ఎంఎస్ఎంఈ భూములను వారు పరిశీలించారు. ఆ భూములకు రోడ్డు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం లాంటి వాటిని మ్యాపుల ద్వారా వారికి ప్రవీణ్‌కుమార్ వివరించారు. విదేశాల నుంచి షిప్పుల ద్వారా ముడిసరుకు తెచ్చి రిఫైండ్‌చేసే పరిశ్రమను స్థాపించేందుకు 6 వేల ఎకరాల భూమి అవసరమని, జాతీయ రహదారిని కలిపే రోడ్డు, నీరు, విద్యుత్ అవసరమని కంపెనీ ప్రతినిధులు కోరారు. కంపెనీకి భారీ వాహనాల్లో సరుకు రవాణా కొనసాగుతుందని, రాకపోకలకు, వాహనాలకు ఇబ్బంది లేని రహదారి అవసరమన్నారు. తమకు అనువుగా అన్ని వసతులు కల్పిస్తే కంపెనీ స్థాపనకు మొగ్గు చూపనున్నట్లు కంపెనీ ప్రతినిధులు సూచనప్రాయంగా చెప్పారు. అందుకు ఆర్డీఓ, తహసీల్దార్లు సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్, దొనకొండ, దర్శి తహసీల్దార్లు యం సువర్ణ, కే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్‌తో కలెక్టర్ దినేష్‌కుమార్

పుల్లలచెరువు: మండలంలోని రంగన్నపాలెంలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ బూచెపల్లి వెంకాయమ్మల చేతుల మీదగా లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ కందుల వెంకటయ్య, జెడ్పీటీసీ వాగ్యానాయక్ పాల్గొన్నారు.

రెస్టారెంట్‌లో మద్యం బాటిళ్ల పట్టివేత



పట్టుకున్న మద్యం బాటిళ్లతో ఎస్సై నరసింహారావు

బేస్తవారిపేట: మండలంలోని పందిళ్లపల్లె టోల్ ప్లాజా సమీపంలోని రెస్టారెంట్‌లో ఎస్సై బి.నరసింహారావు మంగళవారం తనిఖీలు చేశారు. అక్రమంగా నిల్వ చేసిన 7 ఫుల్ బాటిళ్లు, 22 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రెస్టారెంట్‌లో అక్రమంగా మద్యం నిల్వ చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

హజరత్‌గూడెంలో గ్రామసభ

కంభం: మండలంలోని హజరత్‌గూడెం పంచాయతీ పరిధిలో మంగళవారం ఉపాధి గ్రామ సభ నిర్వహించారు. హజరత్‌గూడెం గ్రామ సామాజిక పటం, వనరుల పటాలు వేసి ప్రజలకు ఉపాధి పనులపై అవగాహన కల్పించారు. 2024–25 సంవత్సరానికి సంబంధించి గుర్తించిన పనులకు ఆమోదం తెలిపారు. ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, అర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రారెడ్డి, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, ఏపీఓ ఏడుకొండలు, కార్యదర్శి జ్యోష్ణులు పాల్గొన్నారు.

మహనీయుడు పూలే



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



గిద్దలూరు: పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు



పుల్లల చెరువు: ఎంపీడీవో కార్యాలయంలో..

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుడని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. పూలే స్ఫూర్తితో రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ విశేష కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, చెన్నకేశవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కేశవరావు, కౌన్సిలర్ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే వర్ధంతిని మంగళవారం స్థానిక బీసీ భవన్‌లో బీసీ(బ్రిలియంట్స్ కమ్యూనిటీస్) అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీఎల్పీ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసి సంఘ నాయకులు రంగస్వామి గౌడ్, మస్తానయ్య, జి.సుబ్బారావు యాదవ్, చక్రపాణి యాదవ్, బుర్రి చిన్నవెంకటేశ్వర్లు, శివకుమార్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజాబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఎన్ఎస్ఎస్ పీఓ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ కందుల వెంకటయ్య అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో మరియదాసు ఆధ్వర్యంలో పూలే వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, ఏఈ జాన్‌సుందర్, ఏపీఎం వెంకటయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కేజీబీవీ పాఠశాలలో ఎంఈవోలు శామ్యూల్‌జాన్, ఇందిరాప్రసాద్ పాల్గొని పూలే చిత్రపటానికి మాలవేసి నివాళులర్పించి పూలే సేవలను విద్యార్థులకు వివరించారు.

గిద్దలూరు రూరల్: మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కోటయ్యగౌడ్‌లు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే అడుగు జాడల్లోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, కౌన్సిలర్లు బాలిరెడ్డి, గడ్డం భాస్కర్‌రెడ్డి, పెద్దవలి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి, వైఎస్సార్ సీపీ నాయకులు గుళ్లా రామకృష్ణారెడ్డి, ముద్దర్ల శ్రీను, పగడాల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బీసీ నాయకులు బ్రహ్మం, బాలచెన్నయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి–సంక్షేమమే జగనన్న లక్ష్యం

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దొనకొండ (కురిచేడు): అభివృద్ధి–సంక్షేమమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి, కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని పడమర లక్ష్మీపురంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై మాట్లాడారు. నిత్యం పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని ఆకాంక్షిస్తూ వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నారన్నారు. మహిళా సాధికారత కోసం అభివృద్ధి–సంక్షేమ పథకాలు వారికి అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అన్నారు. అన్నిరకాల సామాజిక వర్గాలతో పాటు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందేలా పారదర్శక పాలన అందిస్తున్న ఘనత వైఎస్ జగన్ మోహనరెడ్డిదేనన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే జగనన్న ప్రభుత్వం కొనసాగాలని, ఇలాంటి ముఖ్యమంత్రిని ప్రతి ఒక్కరూ ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి జీవనజ్యోతి చెక్కు అందజేత

దొనకొండ (కురిచేడు): ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కును మండలంలోని పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన మిందాల మంగమ్మకు మంగళవారం అందజేశారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వీరవెంకటాపురం బ్రాంచి మేనేజర్ వి.చిన్నకలునాయక్, క్యాషియర్ రిషేంద్రబాబులు రూ.2 లక్షల చెక్కు అందజేశారు. మంగమ్మ భర్త నాగయ్య ఇటీవల మృతి చెందాడు.

264 మందికి వైద్య పరీక్షలు

గిద్దలూరు రూరల్: మండలంలోని ఓబులాపురంలో డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 264 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు.

పొలంలో డ్రిప్ పైపులు చోరీ

దొనకొండ (కురిచేడు): మండలంలోని భూమనపల్లిలో గ్రామానికి చెందిన విప్పర్ల లక్ష్మిరావు సాగుభూమిలో డ్రిప్‌పైపులు సోమవారం రాత్రి చోరీకి గురయ్యాయి. ఈ మేరకు బాధిత రైతు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాగమక్కపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 134–1లో ఆయనకు 10 ఎకరాల సాగుభూమి ఉంది. దానిలో మిరప సాగు చేశాడు. పంట ఎండిపోవటంతో పైపులు తీసి గట్టుపై ఉన్న చెట్టుకింద గుట్టగా వేశాడు. ఆ గుట్టను దొంగలు వాహనంతో వచ్చి చోరీ చేశారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

కురిచేడు: మానవాళిని పాపం నుంచి విడుదల కలిగించేందుకు ఏసుక్రీస్తు జన్మించినట్లు పాస్టర్ అబ్రహం తెలిపారు. మండలంలోని పొట్లపాడు సీయోను ప్రార్థనా మందిరంలో సోమవారం రాత్రి ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

జెడ్పీటీసీ బలవంతంతోనే వలంటీర్ల రాజీనామా



విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గిద్దలూరు రూరల్: మండలంలోని సంజీవరాయుడుపేట గ్రామ పంచాయతీలో ఐదుగురు వలంటీర్లు జెడ్పీటీసీ బుడతా మధుసూదనరావు బలవంతంతోనే రాజీనామా చేశారని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. వైఎస్సార్ సీపీ మద్దతులో గెలుపొంది స్వలాభం కోసం టీడీపీలో చేరిన జెడ్పీటీసీ బుడతా మధుసూదనరావు సమీప బంధువులు, వారికి చెందిన మనుషులు కావడం వల్లనే అతడి ప్రోత్బలంతో మాత్రమే వలంటీర్లుగా రాజీనామాలు చేశారే తప్ప అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లు కాదని స్పష్టం చేశారు. ప్రజలు నిజనిజాలు గ్రహిస్తున్నారని గుర్తుచేశారు. వలంటీర్లతో రాజీనామా చేయించడం కాదని, జెడ్పీటీసీ పదవికి రాజీనామా చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు డిమాండ్ చేశారు. రాజకీయంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేక ఇటువంటి చవకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. వైస్ సర్పంచి ఎర్రంరెడ్డి రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రా శివకోటిరెడ్డి, పీరావలి, ఇల్లూరి నాగూరి, తాతిరెడ్డి రమణారెడ్డి, కొమ్మునూరి రంగయ్య, చిలకల రామిరెడ్డి, దుగ్గెపోగు రామయ్య ఉన్నారు.

జొన్నసాగుకు అనుకూల సమయం

తాళ్లూరు (ముండ్లమూరు): రబీలో ఆలస్యంగా జొన్న పంట పండించేందుకు మన నేలలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సరిపోతాయని మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మండలంలోని విఠలాపురం, రమణాలవారిపాలెం గ్రామాల్లో మంగళవారం జొన్న పంటను ఆయన పరిశీలించారు. బహుళ ప్రయోజనకరంగా ఉండే రకాలైన సీఎస్‌హెచ్ 15ఆర్, కిన్నెర–ఎంజె 278, శ్రీశైల, పీఎస్‌వీ–1, నంద్యాల తెల్లజొన్న –1, పచ్చజొన్న ఎన్–13,14,15 రకాలు అనువైనవని చెప్పారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య

పెద్దారవీడు: గ్రామాల్లో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో ఆయన అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్పంచ్‌లు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కరువైందని నిలదీశారు. జెడ్పీహెచ్ పాఠశాలలో విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కరువైందని, మధ్యాహ్నం భోజనం నాణ్యత తగ్గిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు సమయపాలన పాటించడం లేదని, సంబంధిత అధికారులు పర్యవేక్షించక పోవడంతో ఇష్టరీతిగా వ్యవహరిస్తున్నారని తంగిరాలపల్లి సర్పంచ్ తోకల మల్లేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దారవీడులో పైపుల ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తాగునీటిని ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ఆ నీటిని గ్రామానికి చెందిన రైతు పంటకు పెట్టుకుంటున్నారని, ఎన్ని సార్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ గొట్టం రాజనారాయణమ్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముంపు గ్రామాలు సుంకేసుల, గుండంచర్ల, కలనూతలకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని సర్పంచ్ గుడ్డపోగు రమేష్, ఎంపీటీసీ దుదెకుల పకీరయ్యలు నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీఓ రాజ్‌కుమార్, ఎంఈఓ శ్రీనివాసులు మాటాడారు. సమావేశంలో జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పోటు కుమారి, ఏఈలు రమేష్, రవీంద్రరెడ్డి, ప్రతాపరెడ్డి, ఏఓ బుజ్జిబాయి తదితరులు పాల్గొన్నారు.

